ప్రజావాణికి 28 ఫిర్యాదులు



సమస్యలపై ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ శిరీష, మాజీ కార్పొరేటర్ బాబురావు

హైదర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 28 ఫిర్యాదులు అందాయని ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. పరిపాలన విభాగం-1, ఇంజనీరింగ్ విభాగం-7, టౌన్‌ప్లానింగ్-12, ఎలక్ట్రికల్ విభాగం-2, ఆరోగ్యం, శానిటేషన్ విభాగంలో ఐదు, యూజీడీ విభాగం-1 చొప్పున ఫిర్యాదులు అందాయన్నారు.

కార్పొరేటర్ శిరీష ఫిర్యాదు..

బాలాజీనగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ పగుడాల శిరీష, మాజీ కార్పొరేటర్ బాబురావు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నంబర్-1లో పెండింగ్‌లో ఉన్న రోడ్లు, బాలాజీనగర్‌లో రోడ్డు పనులు పూర్తిచేయాలని కోరారు. ఇతర కాలనీల్లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలన్నారు.

ఘనంగా సత్యసాయి జయంతి ఉత్సవాలు


సత్యసాయి పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు

హైదర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి సేవా సంస్థ, భాగ్యనగర్ సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను భాగ్యనగర్ సమితిలో ఘనంగా నిర్వహించారు. ఉదయం కొవ్వొత్తులతో మహానగర సంకీర్తన భాగ్యనగర్ కాలనీ, జయానగర్, శాతవాహననగర్ కాలనీ వీధులలో నిర్వహించారు. బాబాకు అభిషేకం చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులకు నిత్యావసరాలు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం పల్లకి ఊరేగింపు భజన, కేక్ కటింగ్, 100 రకాలతో నైవేద్యాలు సర్పించారు.

ఎమ్మెల్యేను కలిసిన సమతానగర్ కాలనీ అసోసియేషన్ నూతన సభ్యులు


ఎమ్మెల్యే గాంధీతో అసోసియేషన్ సభ్యులు

హైదర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన సభ్యులు పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సమతానగర్ కాలనీ అధ్యక్షుడు ఎంఎస్ఆర్ కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, జనరల్ సెక్రటరీ సెక్రటరీ బాల సుబ్రహ్మణ్యేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ ఎర్రన్ సంతోష్, ట్రెజరర్ నర్సింహస్వామి, ఈసీ మెంబర్స్ నవీన్‌కుమార్‌రెడ్డి, నాయుడు, ప్రవీణ్ కుమార్, గంగిరెడ్డి, కృష్ణకిశోర్, కృష్ణప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థలం కేటాయించండి

- హెచ్ఎండీఏ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే గాంధీ


హెచ్ఎండీఏ కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యే గాంధీ హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అమీర్‌పేట హెచ్ఎండీఏ కార్యాలయంలో సోమవారం ఆయన్ను కలిశారు. ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులతో మంజూరు చేసిన పాఠశాల కోసం హెచ్ఎండీఏ పరిధిలోని స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఓటు చోరీని అడ్డుకుంటాం: బండి రమేశ్



సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేశ్

హైదర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ అయిన ఓటు చోరీని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరతామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. ఓటు చోరీ అయ్యే విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం బండి రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు చోరీని అడ్డుకునేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు గట్టిగా పోరాడాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని రేపటి నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు.

వృద్ధురాలికి 'కేర్'లో అరుదైన సర్జరీ

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పిత్తాశయం చిట్లిపోయిన, అనేక వ్యాధులున్న వృద్ధురాలికి అధిక రిస్క్‌తో కూడిన లాపరోస్కోపిక్ పిత్తాశయ శస్త్రచికిత్సను కేర్ ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. సర్జరీ వివరాలను సోమవారం కేర్ ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. నల్గొండకు చెందిన 72 ఏళ్ల వృద్ధురాలు అస్వస్థత కారణంగా స్థానిక ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకోగా పిత్తాశయం చిట్లి, తీవ్రమైన కాలిక్యులస్ కోలిసిస్టిటిస్ ఉన్నట్టు గుర్తించారు. ఆమెను ఇటీవల మలక్‌పేటలోని కేర్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ రోబోటిక్ సర్జరీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ హెడ్ డాక్టర్ భూపతి రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలోని బృందం లాపరోస్కోపిక్ అడెసియోలిసిస్, కోలిసిస్టెక్టమీతో పాటు పూర్తి పెరిటోనియల్ వాష్ ప్రక్రియను నిర్వహించింది. శస్త్రచికిత్స వల్ల తీవ్రమైన సెప్సిస్, అవయవాల పనితీరు దెబ్బతినే ప్రమాదం తప్పిపోయిందని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, మలక్‌పేట కేర్ ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వృద్ధ రోగుల్లో ఇటువంటి కేసులను లాపరోస్కోపిక్‌గా చేయడం చాలా అరుదని, రోగి కోలుకోవడంతో డిశ్చార్జి చేసినట్లు వారు తెలిపారు.

మూడు గదులు శిథిలం

- వర్షం వస్తే ఆరుబయటే చదువులు
- ఎనిమిదో తరగతి విద్యార్థులకు తప్పని తిప్పలు
- ఒకే గదిలో ఈ క్లాస్ సెక్షన్లకు బోధన
- 540 మందికి హిందీ టీచర్ ఒక్కరే
- హస్మత్‌పేట జెడ్పీహెచ్ఎస్ దుస్థితి ఇదీ..


శిథిలావస్థలో ఉన్న తరగతి గది

కూకట్‌పల్లి, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): హస్మత్‌పేట ప్రభుత్వం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం పాఠశాల ఒకే ప్రాంగణంలో ఉంటాయి. ఉన్నత పాఠశాలలో 8వ తరగతికి చెందిన మూడు తరగతి గదులు మాత్రం శిథిలావస్థకు చేరాయి. దీంతో ఆయా సెక్షన్‌ల విద్యార్థులు అంతా ఒక గదిలో కూర్చుంటున్నారు. ఈ గదీ నీటి చెమ్మ పూర్తిస్థాయిలో పట్టి ఉంది. వర్షం వస్తే వీటిల్లో వాన నీరు నిల్వ ఉంటుంది. విద్యార్థులు కూర్చోలేరు. ఇతర బ్లాక్‌లలో ఉన్న వరండాలో కూర్చుంటున్నారు. ఇక శ్లాబులు పూర్తిగా పెచ్చులూడుతున్నాయి. ఇనుము పూర్తిగా జంగుతిన్నది. గదులు ఏ క్షణమైనా కూలే ప్రమాదం పొంచియుందని తెలుస్తోంది. మరోవైపు వీటికి సంబంధించిన బెంచీలు కూడా ఇదే గదుల వద్ద పెట్టారు.


పెచ్చులూడుతున్న శ్లాబు


తరగతి గది శ్లాబుకు పట్టిన నీటి చెమ్మ

- ఈ విషయమై ఓ సంస్థ.. తరగతి గదుల నిర్మాణానికి ముందుకొచ్చింది. మరోవైపు పాఠశాల నుంచి వైపు నుంచి ప్రధానోపాధ్యాయుడు పాత భవనం కూల్చివేసేందుకు సంబంధించిన పత్రాలు కూడా తీసుకువచ్చినా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు.
- మరోవైపు గత వేసవిలో నీటి ఇబ్బందులు నెలకొన్నాయి. ప్రస్తుతానికి తాగునీటి పైప్‌లైన్ ద్వారా పిల్లల దాహార్తి తీరుతుంది. వర్షాకాలంలో కురిసిన వర్షాలకు బోరులో కొంతమేర నీరు చేరింది. ప్రస్తుతానికి ఇబ్బందులు తొలగిపోయినా పూర్తిస్థాయిలో రాకుండా ఉండాలంటే మరో బోరు వేయాల్సి ఉంది.

540 మంది విద్యార్థులకు ఒక్కరే హిందీ ఉపాధ్యాయుడు

హస్మత్‌పేట పాఠశాలలో ఒక్క హిందీ మాధ్యమంలో మాత్రం 540 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారు. కొన్ని తరగతులను కలిసి పాఠాలు తీసుకుంటున్నారు. మరోవైపు 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ఐటీ, రిటైల్ రంగంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ముఖ్యంగా 10వ తరగతి పూర్తిచేసిన అనంతరం సర్టిఫికెట్ కూడా అందజేస్తున్నారు. దీంతో షాపింగ్‌మాల్స్‌లో ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయి.

నూతన గదుల నిర్మాణానికి చర్యలు



శిథిలావస్థలో ఉన్న మూడు తరగతుల ఈ విషయమై జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారులకు ఇప్పటికే సమాచారమిచ్చాం. తరగతి గదుల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. పునర్నిర్మాణానికి ఓ సంస్థ ముందుకు వచ్చినా కొన్ని అనివార్య కారణాలతో కొంత ఆలస్యమైంది. త్వరితగతిన నూతన గదులు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - **మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు**

నాలా సమస్యను పరిష్కరిస్తున్నాం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


రామారావు నగర్ వాసులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అల్లాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నాలుగు దశాబ్దాలుగా రామారావు నగర్, కబీర్ నగర్ పరిసర ప్రాంతాల వాసులను ఇబ్బందులకు గురి చేసిన నాలా సమస్యను పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ గతంలో నిధులు మంజూరు చేయడంతో ఇప్పుడు స్థానికులకు ఉపశమనం కలగనుందన్నారు. సోమవారం ఆయన అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రామారావు నగర్‌లో కార్పొరేటర్ సబీహా బేగం, టీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండీ. గౌసుద్దీన్‌తో కలిసి పర్యటించారు. 90 శాతం నాలా పనులు పూర్తయ్యాయని, మిగతా పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన రూ.10 లక్షలతో చేపట్టనున్న తాగునీటి పైపులైను పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల ఐలయ్య, కూకట్‌పల్లి నియోజకవర్గ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, రామారావు నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజుచారి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

మూసాపేట డివిజన్‌లో..

కూకట్‌పల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ పరిధిలో కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్‌తో కలిసి ఎమ్మెల్యే కృష్ణారావు తాగునీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. అనంతరం రూ.23 లక్షలతో నిర్మించిన కబీర్‌నగర్ కమ్యూనిటీహాల్ పనులను ప్రారంభించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. మరో కార్యక్రమంలో కూకట్‌పల్లికి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ మంజూరైన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎక్సైజ్ ఎస్సైలు రఘు, రష్మిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిశారు.

బీసీలను దగా చేయడానికే జీవో 46

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ


విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ

బర్కత్‌పుర, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం బీసీలను దగా చేయడానికే జీవో 46 తీసుకువచ్చిందని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆరోపించారు. హైకోర్టు తీర్పు వెలువడకముందే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హడావుడిగా ఎన్నికలు నిర్వహించడానికి జీవో తీసుకువచ్చిందని, దీనిని బీసీలు ఎట్టి పరిస్థితుల్లో సహించరని హెచ్చరించారు. సోమవారం జీవో 46కు వ్యతిరేకంగా కాచిగూడ డివిజన్‌లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వేషన్లను 22శాతానికి తగ్గించి బీసీలను బొందపెట్టడానికే జీవో 46 తీసుకువచ్చిందన్నారు. 42శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయకపోతే బీసీల తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీసీలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టేవిధంగా కేంద్రంపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జీవో 46పై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. జీవోను రద్దు చేయాలని ఇప్పటికైనా ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన పెంచాలి

మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాల బారిన పడకుండా వారిలో అవగాహన పెంచాల్సిన అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. అమీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో కొత్తగా ఏర్పడిన బంజారాహిల్స్ స్టేషన్‌ను సోమవారం ఆమె ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాల్సిన యువత డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్సైజ్ శాఖ మత్తు పదార్థాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో ఈఎస్ పంచాక్షరి, ఏఈఎస్ శ్రీనివాసరావు, సీఐ బానోత్ పటేల్ పాల్గొన్నారు.


రాష్ట్రపతి నిలయంలో ఫుడ్ కోర్ట్‌లో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలను రుచి చూస్తున్న సందర్శకులు


రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన వివిధ పాఠశాలల విద్యార్థులు

రాష్ట్రపతి నిలయంలో...

ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కళావైభవం

మూడో రోజు 9000 మంది సందర్శకులు హాజరు

అల్వాల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న భారతీయ కళా మహోత్సవ్ రెండో ఎడిషన్‌లో భాగంగా నిర్వహిస్తున్న పశ్చిమ రాష్ట్రాల విభిన్న సాంస్కృతిక, కళాత్మక వారసత్వ మహోత్సవ వేడుకల్లో మూడో రోజు సోమవారం వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, గోవా, దాద్రా నగర్, హవేలీ, డామన్ డయ్యూలకు చెందిన కళాకారుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రసిద్ధిగాంచిన వంటకాలను ఫుడ్ స్టాల్స్‌లో విక్రయించారు. సోమవారం 9000 మంది సందర్శకులు రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించి కళామహోత్సవ్ వేడుకలను తిలకించారు.

ఎడ్యుకేషన్ పాలసీపై జేఎన్‌టీయూ కసరత్తు

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దార్శనికతకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్-2047 పేరిట ప్రభుత్వం రూపొందిస్తున్న విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో జేఎన్‌టీయూ కీలక భూమికను పోషిస్తోంది. జాతీయ ఎడ్యుకేషన్ పాలసీకి వ్యతిరేకం కాకుండానే.. రాష్ట్ర అవసరాల కోసం ఎడ్యుకేషన్ పాలసీని ప్రభుత్వం రూపొందిస్తుండగా ఇందుకు గాను జేఎన్‌టీయూ ఆచార్యులు నెలరోజులుగా కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 విభాగాలు/ విద్యాసంస్థలు పనిచేస్తుండగా అందులో జేఎన్‌టీయూ కూడా ఉంది. వర్సిటీ తరఫున రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తులసీ రాందాస్‌తో పాటు జేహబ్ డైరెక్టర్ శ్రీదేవి, టీబీఐ డైరెక్టర్ ఆశారాణి, ఐక్యూఏసీ డైరెక్టర్ గిరిధర్, మేనేజ్‌మెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ సింధు, సైన్స్ అండ్ టెక్నాలజీ ఆచార్యులు ఉమ, శశికళ నిపుణుల కమిటీలో ఉన్నారు.

ప్రజెంటేషన్

సోమవారం యూనివర్సిటీ వీసీ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన డైరెక్టర్ల సమావేశంలో నిపుణుల కమిటీ తాము రూపొందించిన డ్రాఫ్ట్‌ను ప్రజెంటేషన్ ఇచ్చింది. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యావ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి సమగ్ర వివరాలను పొందుపరిచారు. ఈ నెల 29న ప్రభుత్వానికి వైస్‌చాన్సలర్ టీకేకేరెడ్డి అందజేయనున్నట్లు తెలిసింది. సమావేశంలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


అమృత్‌నగర్ తండా వాసులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కాంగ్రెస్‌లో చేరలేదు.. ఎమ్మెల్యేతోనే ఉన్నాం

- అమృత్‌నగర్ తండా వాసులు

కూకట్‌పల్లి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిశీలనకు వచ్చిన కాంగ్రెస్ నాయకులకు బస్తీ పెద్దలు స్వాగతం పలికితే ఆ పార్టీలో చేరినట్లు అసత్య ప్రచారం చేస్తున్నారని అమృత్‌నగర్ తండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును తండావాసులు ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఆదివారం ఫతేనగర్ డివిజన్ అమృత్‌నగర్‌లో జరిగిన పరిణామాల గురించి వివరించారు. 30 ఏళ్లుగా తమకు సహకారం అందిస్తూ తండా వాసులకు గుర్తింపు తీసుకువచ్చిన ఎమ్మెల్యే కృష్ణారావు నాయకత్వంలోనే తాము పనిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో గౌడ్‌నాయక్, కృష్ణానాయక్, ధర్మనాయక్, నారాయణనాయక్, పీటర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపునకు గడువు పెంపు

హైదర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ట్రేడ్ లైసెన్స్‌లకు ఫీజు చెల్లించేందుకు గడువును డిసెంబర్ 20 వరకు పొడిగించినట్లు జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ సేవ ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి నుంచి ఫిబ్రవరి 19 వరకు దరఖాస్తు చేసుకుంటే 25శాతం పెనాల్టీ, ఫిబ్రవరి 20 తర్వాత 50శాతం పెనాల్టీ విధిస్తామన్నారు. డిసెంబర్ 1లోపు రెన్యూవల్ చేసుకోవాలని, కొత్త వ్యాపారులకు సైతం దరఖాస్తు చేసుకోవాలని సూచించినప్పటికీ జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో గడువు పొడిగించినట్లు వెల్లడించారు. ఈ అవకాశాన్ని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


కిషోర్ (ఫైల్)

హైదర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై వెళ్తూ బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో అదుపు తప్పి పడిపోయిన వ్యక్తి మృతిచెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శ్రీనివాస్‌యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంషిగూడకు చెందిన దేవరకొండ కిషోర్(30) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ వైపు నుంచి ప్రగతినగర్‌కు ద్విచక్రవాహనంపై వెళ్తూ అంబీర్‌చెరువు వద్ద బస్సును ఓవర్‌టేక్ చేయబోయాడు. ఈ క్రమంలో కిషోర్ అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో బస్సు వెనుక చక్రాలు అతని పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సైదాబాద్ ఎస్సై నా భర్తను నిర్బంధించారు

- డీసీపీ కార్యాలయంలో బాధితురాలు ఫిర్యాదు

సైదాబాద్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ఇంజాపూర్‌కు సంబంధించిన సివిల్ వివాదంలో జోక్యం చేసుకున్న సైదాబాద్ ఎస్సై తన భర్తను అక్రమంగా పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించి రాజీ చేసుకోమని బెదిరించారని సోమవారం సైదాబాద్‌లోని డీసీపీ కార్యాలయంలో అదనపు డీసీపీ శ్రీకాంత్‌కు అంగోతు జయశ్రీ ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితురాలు మీడియాతో మాట్లాడారు. ఇంజాపూర్‌లో తన భర్త అంగోతు సురేష్‌తో కలిసి నివాసం ఉంటున్నామని తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన బంధువుకు సంబంధించిన ఫైనాన్స్ వివాదంలో సురేష్ మధ్యవర్తిగా ఉన్నారని ఆమె తెలిపారు. శనివారం మధ్యాహ్నం భార్యాభర్తలం కలిసి బైక్‌పై వెళ్తుండగా ఇంజాపూర్ కమాన్ వద్ద బైకు, కారులలో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు తమని అడ్డుకుని సురేష్‌పై దాడి చేసి బలవంతంగా కారులో ఎక్కించుకుని పారిపోయారని తెలిపారు. తాను వెంటనే వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు విచారించి సైదాబాద్ పోలీసులు తీసుకువెళ్లారని తెలిపారని ఆమె పేర్కొన్నారు. తన భర్త సురేష్‌పై సైదాబాద్ పీఎస్‌లో ఎలాంటి ఫిర్యాదు, కేసు కానీ లేదని ఆమె తెలిపారు. అయినా సైదాబాద్ ఎస్సై సాయికృష్ణ తన భర్తను అక్రమంగా తీసుకువచ్చి సైదాబాద్ పీఎస్‌లో నిర్బంధించి బెదిరించాడని ఆరోపించారు. తామంతా పీఎస్‌కు వెళ్లి అడిగితే శనివారం రాత్రి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086



పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు

తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయం

● కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): తాగునీటి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. ప్రజల నుంచి అందిన వినతుల మేరకు కొత్తగా వాటర్ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్నామన్నారు. మియాపూర్ డివిజన్‌లో రూ.22.50 లక్షలతో నూతనంగా చేపట్టబోయే తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి సోమవారం కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటి కొరత ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు.

నేటి నుంచి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో షష్ఠి పూజలు

భెల్‌కాలనీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో నేటి నుంచి షష్ఠి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు సుబ్రహ్మణ్యం తెలిపారు. 25వ తేదీ నుంచి 28 వరకు సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు, అభిషేకాలు జరుగుతాయన్నారు.



ఎమ్మెల్యే గాంధీతో అసోసియేషన్ సభ్యులు

ఎమ్మెల్యేను కలిసిన అసోసియేషన్ నూతన సభ్యులు

హైదర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతానగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన సభ్యులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సమతానగర్ కాలనీ అధ్యక్షుడు ఎంఎస్ఆర్ కోటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్, జనరల్ సెక్రటరీ సెక్రటరీ బాల సుబ్రహ్మణ్యేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ ఎర్రన్ సంతోష్, ట్రెజరర్ నర్సింహ స్వామి, ఈసీ మెంబర్స్ నవీన్‌కుమార్‌రెడ్డి, నాయుడు, ప్రవీణ్ కుమార్, గంగిరెడ్డి, కృష్ణకిశోర్, కృష్ణప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీని అడ్డుకుంటాం: బండి రమేశ్



సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేశ్

హైదర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ అయిన ఓటు చోరీని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరతామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ అన్నారు. ఓటు చోరీ అయ్యే విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం బండి రమేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు చోరీని అడ్డుకునేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు గట్టిగా పోరాడాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని రేపటి నుంచే మొదలుపెట్టనున్నట్లు తెలిపారు.

కాలనీ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణకు కమిటీ

గచ్చిబౌలి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్ డివిజన్ శ్రీరామ్‌నగర్ ఏ-బ్లాక్‌లో కాలనీ సంక్షేమ సంఘం గడువు ముగియడంతో త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు షేక్ చాంద్ పాషా తెలిపారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు నిర్వహణ కమిటీని ఏర్పాటు చేశారని, కమిటీ గౌరవ అధ్యక్షుడిగా తాను ఉన్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా ఎస్పీ కాసీం, వై.లక్ష్మణరావు, పి.యాదిరెడ్డి, బి.సుమన్‌కుమార్, వి.శ్రీరాములు, పి.ధనుంజయ్, పి.వెంకట్‌లను నియమించినట్లు తెలిపారు.



కార్మికులకు రగ్గులు పంపిణీ చేస్తున్న మిరియాల రాఘవరావు

పారిశుధ్య కార్మికులకు రగ్గుల పంపిణీ

చందానగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగం కావాలని చందానగర్ ఇన్‌స్పెక్టర్ విజయ్ అన్నారు. మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పేదలకు రగ్గుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రాఘవరావు మాట్లాడుతూ.. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా రగ్గుల పంపిణీ చేపడుతున్నామన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికుల కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్తిబాబు, త్రినాధ్, యాదయ్య, రామాంజనేయులు, పరదేశీ నాయుడు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి 'కేర్'లో అరుదైన సర్జరీ

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పిత్తాశయం చిట్లిపోయిన, అనేక వ్యాధులున్న వృద్ధురాలికి అధిక రిస్క్‌తో కూడిన లాపరోస్కోపిక్ పిత్తాశయ శస్త్రచికిత్సను కేర్ ఆస్పత్రి వైద్యులు విజయవంతగా నిర్వహించారు. సర్జరీ వివరాలను సోమవారం కేర్ ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. నల్గొండకు చెందిన 72 ఏళ్ల వృద్ధురాలు అస్వస్థత కారణంగా స్థానిక ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకోగా పిత్తాశయం చిట్లి, తీవ్రమైన కాలిక్యులస్ కోలిసిస్టిటిస్ ఉన్నట్టు గుర్తించారు. ఆమెను ఇటీవల మలకపేటలోని కేర్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ రోబోటిక్ సర్జరీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ హెడ్ డాక్టర్ భూపతి రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలోని బృందం లాపరోస్కోపిక్ అథెసియోలిసిస్, కోలిసిస్టెక్టమీతో పాటు పూర్తి పెరిటోనియల్ వాష్ ప్రక్రియను నిర్వహించింది. శస్త్రచికిత్స వల్ల తీవ్రమైన సెప్సిస్, అవయవాల పనితీరు దెబ్బతినే ప్రమాదం తప్పిపోయిందని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, మలకపేట కేర్ ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా వివరించారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వృద్ధ రోగుల్లో ఇటువంటి కేసులను లాపరోస్కోపిక్‌గా చేయడం చాలా అరుదని, రోగి కోలుకోవడంతో డిశ్చార్జి చేసినట్లు వారు తెలిపారు.





మియాపూర్ నుంచి లింగంపల్లి వరకు జరుగుతున్న బాక్స్ డ్రైన్ పనులు, రోడ్డుపై తవ్విపోసిన మట్టి

నత్తనడకన నాలా పనులు

● నెలలు గడుస్తున్నా నిర్మాణ దశలోనే
● రోడ్లపై వ్యర్థాలు వేయడంతో వాహనదారుల ఇక్కట్లు
● త్వరగా పూర్తి చేయాలని కోరుతున్న స్థానికులు

మియాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కొంత కాలంగా కొనసాగుతున్న అభివృద్ధి పనులు స్థానికులకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. మియాపూర్ నుంచి లింగంపల్లి వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా బాక్స్ డ్రైన్ పనులు చేపడుతున్నారు. ఈ పనుల కోసం రోడ్డుకు ఇరువైపులా తవ్వకాలు జరిపారు. మరో వైపు రోడ్డుపైనే నిర్మాణ వ్యర్థాలను ఉంచడంతో ఇరుకుగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలకు వెళ్లే సమయంలో, సాయంత్రం తిరిగి వచ్చే సమయంలో భారీగా ట్రాఫిక్ స్థంభించి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి త్వరగా నాలా పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థలం కేటాయించండి

● హెచ్‌ఎండీఏ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. అమీర్‌పేట హెచ్‌ఎండీఏ కార్యాలయంలో సోమవారం ఆయన్ను కలిశారు. ప్రభుత్వం రూ.200 కోట్ల నిధులతో మంజూరు చేసిన పాఠశాల కోసం హెచ్‌ఎండీఏ పరిధిలోని స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

ఎస్కీలో గ్రూప్-1 ఉద్యోగులకు శిక్షణ

రాయదుర్గం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ ఉద్యోగం సివిల్ సర్వీసెస్ అని మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ చీఫ్ ఇంజనీర్ రాజీవ్ లోచన్ అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్, ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్ డివిజన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసెస్‌లో నూతనంగా ఎంపికైన గ్రూప్-1 ప్రొబేషనరీ ఆఫీసర్స్‌కు 20 రోజుల ఇండక్షన్ ట్రైనింగ్ సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజీవ్ లోచన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మీరంతా భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తారని, దేశంలో గుర్తించిన రక్షణ భూములను కాపాడటం, కంటోన్మెంట్ ప్రాంతాల్లోని ప్రజల మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవలు, విద్యారంగం అభివృద్ధితో పాటు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కోసం పనిచేయాల్సి ఉంటుందన్నారు. భారత రక్షణ వ్యవస్థలోని ప్రతి విభాగం దేశ రక్షణలో ముఖ్య కవచాల్లాంటివన్నారు. కంటోన్మెంట్ పరిధిలో పనిచేసే అధికారులందరూ అర్బన్ ప్లానింగ్, స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పర్యావరణ పరిరక్షణ, సర్క్యూలర్ ఎకానమీ గురించి ఎస్కీలో ఇచ్చే శిక్షణలో నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఒడిశా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, వెస్ట్ బెంగాల్ తదితర 12 రాష్ట్రాల్లో రోడ్డు రవాణా సంస్థల్లో పనిచేస్తున్న డిపో మేనేజర్లు, ట్రాఫిక్ విజిలెన్స్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, నూతనంగా ఎంపికైన అధికారులు

ప్రభుత్వం క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయాలి

● నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ జాతీయ అధ్యక్షుడు జాన్ మాస్క్

చార్మినార్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్‌ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలోని కోటి ఇరవై లక్షల మంది క్రైస్తవులకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే క్రిస్మస్ కానుకలను పంపిణీ చేయాలని నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ జాతీయ అధ్యక్షుడు, ఆర్పీఐ పార్టీ మైనారిటీ సెల్ జాతీయ అధ్యక్షుడు జాన్ మాస్క్ డిమాండ్ చేశారు. సోమవారం పాతబస్తీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, డిసెంబర్ 1 నుంచి ఈ కానుకల పంపిణీ ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి చర్చి సుందరీకరణకు రూ. ఇరవై వేలు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన క్రిస్టియన్ భవన్‌ను నిర్మించి, ఈ క్రిస్మస్‌కే ప్రజలకు అందజేయాలని కోరారు. బీద క్రైస్తవ సేవకులకు గౌరవ వేతనం ప్రకటించాలని, రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో 20 శాతం రిజర్వేషన్ క్రైస్తవులకు కల్పించాలని జాన్ మాస్క్ డిమాండ్ చేశారు. వరంగల్‌లో నిర్మితమవుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద చర్చిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, తెలంగాణ ప్రతిష్ఠను పెంచేలా అక్కడే అధికారికంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించాలని కోరారు. డిసెంబర్ 25లోపు స్పందించకపోతే, ప్రభుత్వ కార్యాలయాలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఇళ్ల ఎదుట క్రిస్మస్ క్యాండిల్ లైట్స్ డిన్నర్ నిర్వహించి, ప్రభువు ప్రేమను క్రైస్తవుల ఐక్యతను ప్రదర్శిస్తామని జాన్ మాస్క్ హెచ్చరించారు. రాష్ట్రంలో 30 శాతం ఉన్న క్రైస్తవులకు న్యాయం చేయాలన్నారు.



మాట్లాడుతున్న జాన్ మాస్క్



రాష్ట్రపతి నిలయంలో ఫుడ్ కోర్ట్‌లో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలను రుచి చూస్తున్న సందర్శకులు



రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన వివిధ పాఠశాలల విద్యార్థులు

రాష్ట్రపతి నిలయంలో...

ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కళావైభవం

మూడో రోజు 9000 మంది సందర్శకులు హాజరు

అల్వాల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న భారతీయ కళా మహోత్సవ్ రెండో ఎడిషన్‌లో భాగంగా నిర్వహిస్తున్న పశ్చిమ రాష్ట్రాల విభిన్న సాంస్కృతిక, కళాత్మక వారసత్వ మహోత్సవ వేడుకల్లో మూడో రోజు సోమవారం వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, గోవా, దాద్రా నగర్, హవేలీ, డామన్ డయ్యూలకు చెందిన కళాకారుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రసిద్ధిగాంచిన వంటకాలను ఫుడ్ స్టాల్స్‌లో విక్రయించారు. సోమవారం 9000 మంది సందర్శకులు రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించి కళామహోత్సవ్ వేడుకలను తిలకించారు.



సత్యసాయి పల్లకీ సేవలో పాల్గొన్న భక్తులు

ఘనంగా సత్యసాయి జయంతి ఉత్సవాలు

హైదర్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి సేవా సంస్థ, భాగ్యనగర్ సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను భాగ్యనగర్ సమితిలో ఘనంగా నిర్వహించారు. ఉదయం కొవ్వొత్తులతో మహానగర సంకీర్తన భాగ్యనగర్ కాలనీ, జయానగర్, శాతవాహననగర్ కాలనీ వీధులలో నిర్వహించారు. బాబాకు అభిషేకం చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులకు నిత్యావసరాలు, చీరలు పంపిణీ చేశారు. అనంతరం పల్లకి ఊరేగింపు భజన, కేక్ కటింగ్, 100 రకాలతో నైవేద్యాలు సర్పించారు.



జేఎన్‌టీయూ పరిపాలనా భవనం

ఎడ్యుకేషన్ పాలసీపై జేఎన్‌టీయూ కసరత్తు

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్-2047 పేరిట ప్రభుత్వం రూపొందిస్తున్న విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో జేఎన్‌టీయూ కీలక భూమిక పోషిస్తోంది. జాతీయ ఎడ్యుకేషన్ పాలసీకి వ్యతిరేకం కాకుండానే.. రాష్ట్ర అవసరాల కోసం ఎడ్యుకేషన్ పాలసీని ప్రభుత్వం రూపొందిస్తుండగా ఇందుకు గాను జేఎన్‌టీయూ ఆచార్యులు నెలరోజులుగా కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 విభాగాలు/ విద్యాసంస్థలు పనిచేస్తుండగా అందులో జేఎన్‌టీయూ కూడా ఉంది. వర్సిటీ తరఫున రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తులసీ రాందాస్‌తో పాటు జేహబ్ డైరెక్టర్ శ్రీదేవి, టీబీఐ డైరెక్టర్ ఆశారాణి, ఐక్యూఏసీ డైరెక్టర్ గిరిధర్, మేనేజ్‌మెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ సింధు, సైన్స్ అండ్ టెక్నాలజీ ఆచార్యులు ఉమ, శశికళ నిపుణుల కమిటీలో ఉన్నారు.

ప్రజెంటేషన్..

సోమవారం యూనివర్సిటీ వీసీ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన డైరెక్టర్ల సమావేశంలో నిపుణుల కమిటీ తాము రూపొందించిన డ్రాఫ్ట్‌ను ప్రజెంటేషన్ ఇచ్చింది. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యావ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి సమగ్ర వివరాలను పొందుపరిచారు. ఈ నెల 29న ప్రభుత్వానికి వైస్‌చాన్సలర్ టీకేకేరెడ్డి అందజేయనున్నట్లు తెలిసింది. సమావేశంలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సైదాబాద్ ఎస్ఐ నా భర్తను నిర్బంధించారు

● డీసీపీ కార్యాలయంలో బాధితురాలు ఫిర్యాదు



సౌత్ ఈస్ట్ డీసీపీ కార్యాలయం వద్ద బాధితురాలు

సైదాబాద్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇంజాపూర్‌కు సంబంధించిన సివిల్ వివాదంలో జోక్యం చేసుకున్న సైదాబాద్ ఎస్ఐ తన భర్తను అక్రమంగా పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించి రాజీ చేసుకోమని బెదిరించారని సోమవారం సైదాబాద్‌లోని డీసీపీ కార్యాలయంలో అదనపు డీసీపీ శ్రీకాంత్‌కు అంగోతు జయశ్రీ ఫిర్యాదు చేశారు. అనంతరం బాధితురాలు మీడియాతో మాట్లాడారు. ఇంజాపూర్‌లో తన భర్త అంగోతు సురేష్‌తో కలిసి నివాసం ఉంటున్నామని తెలిపారు. అదే ప్రాంతానికి చెందిన బంధువుకు సంబంధించిన ఫైనాన్స్ వివాదంలో సురేష్ మధ్యవర్తిగా ఉన్నారని ఆమె తెలిపారు. శనివారం మధ్యాహ్నం భార్యాభర్తలం కలిసి బైక్‌పై వెళ్తుండగా ఇంజాపూర్ కమాన్ వద్ద బైకు, కారులలో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు తమని అడ్డుకుని సురేష్‌పై దాడి చేసి బలవంతంగా కారులో ఎక్కించుకుని పారిపోయారని తెలిపారు. తాను వెంటనే వనస్థలిపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు విచారించి సైదాబాద్ పోలీసులు తీసుకువెళ్లారని తెలిపారని ఆమె పేర్కొన్నారు. తన భర్త సురేష్‌పై సైదాబాద్ పీఎస్‌లో ఎలాంటి ఫిర్యాదు, కేసు కానీ లేదని ఆమె తెలిపారు. అయినా సైదాబాద్ ఎస్సై సాయికృష్ణ తన భర్తను అక్రమంగా తీసుకువచ్చి సైదాబాద్ పీఎస్‌లో నిర్బంధించి బెదిరించాడని ఆరోపించారు. తామంతా పీఎస్‌కు వెళ్లి అడిగితే శనివారం రాత్రి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.



ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

మత్తు పదార్థాల నివారణపై అవగాహన పెరగాలి

● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. అమీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో కొత్తగా ఏర్పడిన బంజారాహిల్స్ స్టేషన్‌ను సోమవారం ఆమె ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాల్సిన యువత డ్రగ్స్ బారిన పడి తమ జీవితాలను అంధకారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల విషయంలో ఎక్సైజ్ శాఖ కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈఎస్ పంచాక్షరి, ఏఈ శ్రీనివాసరావు, సీఐ బానోత్‌పటేల్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086

అనుమానాస్పదస్థితిలో ఇద్దరి మృతి

● మియాపూర్ రహదారిలో యువకుడు, చింతల్‌లో యువతి..



యువకుడి మృతదేహం



కళ్యాణి మృతదేహం

దుండిగల్, జీడిమెట్ల నవంబరు 24(ఆంధ్రజ్యోతి): వేర్వేరు చోట్ల ఇద్దరు అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. ఈ సంఘటనలు బాచుపల్లి, జీడిమెట్ల పీఎస్‌ల పరిధిలో జరిగాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. బాచుపల్లి నుంచి మియాపూర్ రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌కు అమర్చిన ఎల క్ట్రికల్ స్తంభానికి గుర్తు తెలియని (20 నుంచి 30 సంవత్సరాల) యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు 100 డయల్‌కు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఇక్కడికి చేరుకొని మృత దేహన్ని పరిశీలించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడి ఒంటిపై నీలి రంగు జీన్స్ ప్యాంట్, గీతల షర్ట్ ధరించాడు. అతడి ఎడమ చేతిపై ఎంఎస్‌పీఆర్ అనే ట్యాటు ఉందని పోలీసులు తెలిపారు. ఈ యువకుడి గురించి ఎవరైనా ఆచూకీ తెలిస్తే 83339-93552, 94910-60942, 78160-89029 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

జీడిమెట్లలో...

మెదక్ జిల్లా దోర్నకల్‌కు చెందిన బేగరి కళ్యాణి (24) జీడిమెట్ల పారిశ్రామిక వాడ.. బస్‌డిపో సమీపాన ఉన్న వసుధ సేఫ్టీ సొల్యూషన్స్‌లో పనిచేస్తున్నది. చింతల్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో ఉంటున్నది. సోమవారం సాయంత్రం తాను నివాసముంటున్న హాస్టల్‌లో ఉరేసుకొని అనుమానాస్పదస్థితిలో మృతిచెందింది. కేసు నమోదు చేసుకొని జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహన్ని గాంధీకి తరలించారు.

ఇంటి స్థలం విషయంలో బెదిరింపులు

● మనస్తాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పేట్ బషీరాబాద్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఇంటి స్థలం విషయంలో బెదిరించగా మనస్తాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్యాయత్నించాడు. ఈ పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం... మేడ్చల్ నియోజకవర్గం రావల్‌కోల్‌కు చెందిన భూక్య శ్రీను నాయక్(40) ఉపాధి కోసం కొంపల్లికి వచ్చి జయభేరి పార్క్ ఏరియాలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. టిప్పర్లను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతనికి రావల్‌కోల్‌లో ఇంటి స్థలం ఉంది. ఇటీవల శ్రీను నాయక్ స్థలం విషయంలో ఇదే ప్రాంతానికి చెందిన రాములు, రాజా, రాజు, పురుషోత్తంలు గొడవ పడ్డారు. దీంతో గతనెల వారిపై మేడ్చల్ పోలీసులకు శ్రీను ఫిర్యాదు చేశాడు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. సోమవారం మళ్లీ ఈ నలుగురు ఫోన్ చేసి బెదిరించారు. మనస్తాపానికి గురైన నాయక్ సోమవారం ఉదయం కుమారుడిని స్కూల్‌కు పంపించిన తర్వాత పీయర్సన్ స్కూల్ సమీపంలో యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన స్థానికులు.. కుటుంబ సభ్యులకు విషయం తెలిపి సమీపాన ఉన్న ఒక ఆస్పత్రికి తరలించారు. భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

జీహెచ్‌ఎంసీలో ఫిర్యాదు ఇచ్చినా.. ప్రయోజనం శూన్యం

● ప్లాస్టిక్ నివారణలో విఫలం : సామాజికవేత్త రవీందర్

షాపూర్‌నగర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ ఇస్తరాకులు నివారించడంలో జీహెచ్‌ఎంసీ, పోలీస్ కంట్రోల్ బోర్డు విఫలమైందని పర్యావరణ ప్రేమికుడు, సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సూరారం చౌరస్తా వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజావాణిలో ప్లాస్టిక్ విస్తరాల నివారణపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోయిందన్నారు. హైదరాబాద్ జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మహిళలు నిర్వహిస్తున్నటువంటి హోటల్లోనూ వాటినే వాడటం చాలా బాధాకరమన్నారు. దీనిని అధికారులు గమనించకపోవడం చాలా విడ్డూరమన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా న్యాయం జరగకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వాటి వల్ల గోవులు క్యాన్సర్ బారిన పడుతున్నాయన్నారు. రోజూ మహానగరంలో 80 వేల నుంచి లక్ష ఇస్తరాకులు ప్లాస్టిక్ ఇస్తరాకులు, గ్లాసులు చెరువులు, నాలాల్లో ఖాళీ స్థలాల్లో పారవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతోనే స్థానిక దేవాలయాల కమిటీలను సంప్రదించి హెచ్‌ఎంటీ కాలనీలోని నల్లపోచమ్మ దేవాలయం వద్ద, టోపాజ్ పరిశ్రమ వెనుకగల నల్ల గుట్ట నరసింహస్వామి దేవాలయాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామన్నారు.



ధర్నా చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు

కనీస వేతనం కోసం కార్మికుల ధర్నా

కుత్బుల్లాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కనీస వేతనం కోసం తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) సభ్యులు, కార్మికులు గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిళ్ల ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసురత్నం, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌లు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు 8 గంటల పని విధానం అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, వివిధ విభాగాల కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు దహన సంస్కారాల కింద రూ.30 వేలను ఇచ్చేలా తిరిగి జీఓను వెంటనే అమలు చేయాలని కోరారు. కేంద్రంలోని ప్రభుత్వ కార్మికుల వ్యతిరేక విధానాన్ని ప్రతీఒక్కరు తిప్పి కొట్టాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ముందుగా ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిలకు వినతిపత్రాలను అందజేశారు. మున్సిపల్ సంఘం నాయకులు అమల, శ్రీదేవి, సుశీల, హస్మాబేగం, ఊడుగు లక్ష్మి, రవి, యాకయ్య, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రూపేష్

దుండిగల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): బౌరంపేట అంబిటస్ వరల్డ్ స్కూల్లో 'షేడ్స్' పేరుతో పాఠశాల వార్షికోత్సవం జరిగింది. కార్యక్రమానికి ఎస్ఎం అండ్ ఐటీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ చెన్నూరి రూపేష్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విన్నప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోగలమన్నారు. ముందుగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మోటూరి భార్గవి, షుష్మ, శుక్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ చల్లగా చూడమ్మా..: మాజీ ఎమ్మెల్యే

షాపూర్‌నగర్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజలను చిత్తారమ్మతల్లి చల్లగా చూడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. ఆయన గాజులరామారంలోని చిత్తారమ్మ దేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సత్యన్నారాయణ స్వామి వ్రతంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మంత్రి ఆదేశాలిచ్చినా..

ముందుకు సాగని రోడ్డు విస్తరణ!

● కొంపల్లి నుంచి బహదూర్‌పల్లి వరకు 100 ఫీట్ల రహదారి
● నిత్యం ట్రాఫిక్ జంఝాటం
● ప్రమాదాల బారిన బైకిస్టులు
● అటవీ శాఖాధికారుల నుంచి తొలగిన అభ్యంతరాలు



కొంపెల్లి నుంచి బహదూర్‌పల్లి వెళ్లే రహదారి

పేట్‌బషీరాబాద్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): కొంపల్లి నుంచి బహదూర్ పల్లి వరకు ఉన్న రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం లేదు. ఈ రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తీవ్రతరమయ్యాయని ఈ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బైకిస్టులు ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారన్నారు. ఇటీవల మంత్రి - పనులు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చినా హెచ్‌ఎండీఏ అధికారులు బేఖాతరు చేయడంపై విమర్శలు వస్తున్నాయి. గతంలో అటవీ అధికారుల అనుమతులు లేక పనులు నిలిచిపోగా ఇటీవల వారి నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. కాగా ఎలాంటి అభ్యంతరాలు లేకపోవడంతో ఇప్పుడేందుకు పనులు చేపట్టడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

కొంపల్లి నుంచి బహదూర్ పల్లి వరకు రోడ్డుకు 200 ఫీట్‌ల వరకు విస్తరించాల్సిన రోడ్డును గత ప్రభుత్వ 100 ఫీట్‌లకు కుదించి జీవో 96ను విడుదల చేసింది. అప్పట్లో రోడ్డుకు ఇరువైపులా హద్దులు నిర్ణయించి విస్తరణ పనులు చేపట్టాలని రూ. 10 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ రోడ్డుకు ఇరువైపులా స్థలాన్ని వదిలేసి పనులను చేపట్టాలని పేర్కొంది. అప్పుడు తూతూ మంత్రంగా కొంతదూరం పనులు చేపట్టి అధికారులు చేతులు దులుపుకొన్నారు. దొరికిందే అదును అన్నట్లుగా.. కొంత మంది భూ యజమానులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న రోడ్డు స్థలాన్ని క్రయ విక్రయాలు జరుపుతున్నారని విమర్శలు వస్తున్నాయి.

● కొంపల్లి నుంచి బహదూర్‌పల్లి వరకు నిత్యం ట్రాఫిక్ రద్దీ వల్ల ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడుతుండటంతో ఇటీవల అన్ని శాఖల అధికారులతో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఈ పనులను చేపట్టాలని ఆదేశాలు జారీచేసినా హెచ్‌ఎండీఏ అధికారుల నిర్లక్ష్యం వస్తుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● కొంపల్లి -బహదూర్‌పల్లి మధ్యలో దూలపల్లి ఉంటుంది. దాన్ని దాటిన తర్వాత అటవీ ప్రాంతం ఉంటుంది. మూడు కిలో మీటర్ల వరకు 100 ఫీట్ల రోడ్డు వేయాలి. అప్పుడు అటవీ అధికారులు అనుమతి ఇవ్వలేదు. ఇప్పుడు వారి నుంచి అనుమతి లభించింది. ఇప్పటికైనా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

గంజాయి మత్తులో వ్యక్తి ఆగడాలు

● బాటసారులు, స్థానికులతో గొడవలు, అసభ్యపదజాలంతో దూషణ
● విసిగిపోయి అతడిపై పోలీసులకు ఫిర్యాదు

దుండిగల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): గంజాయి మత్తులో పేట్రేగిపోతున్న వ్యక్తి ఆగడాలను స్థానికులు అడ్డుకున్నారు. దారిన పోయే వారిని, స్థానికులను అసభ్య పదజాలంతో తిట్టడం, గొడవ పడటం పారిపాటిగా మారింది. అతడి చేష్టలతో విసుకు చెందిన వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది. సూరారం సీఐ సుధీర్‌కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం... సూరారం దయానంద్‌నగర్‌కు చెందిన రవి (32) గంజాయి మత్తులో కొన్ని నెలలు నుంచి బాటసారులను కొడుతుండటం, తిడుతుండటం చేస్తున్నాడు. చుట్టుపక్కల నివాసితులతోనూ గొడవలు, నానా హంగామా సృష్టిస్తున్నాడు. చేసేదీ లేక కాలనీ వాసులంతా కలిసి హెచ్చరించినా అతడు తన శైలిని మార్చుకోలేదు. ఆదివారం రాత్రి కూడా స్థానికంగా ఉండే కన్నయ్య సింగ్‌పై చేయిచేసుకున్నాడు. సోమవారం ఉదయం సూరారం పోలీస్ స్టేషన్ వద్ద రెండు వందల మంది కాలనీ వాసులు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో రోడ్డుపై ట్రాఫిక్ జామైంది. ఈ సందర్భంగా పోలీసులు ఆందోళనకారులను నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది. రవిపై వారు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అతను పాత నేరస్తుడని తెలిపారు.

నిజాంపేట్ కమిషనర్‌ను బదిలీ చేయాలి



నిజాంపేట్: అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న జేఏసీ నాయకులు

నిజాంపేట్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కమిషనర్ సాబేరు అలీని తక్షణమే బదిలీ చేయాలని నిజాంపేట్ జేఏసీ సభ్యులు విన్నవించారు. మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి ప్రజావాణిలో అర్జీని అందజేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఆయన బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ రెవెన్యూ విభాగంలో భారీ అవినీతి, అక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఆయా పోస్టుల్లో తనకు అనుకూలమైన అధికారులను నియమించుకున్నారని, ఉద్యోగుల సిండికేట్‌ను ఏర్పాటు చేశారని ఆరోపించారు. కార్పొరేషన్ దివాలా తీసేలా పాలన చేస్తున్నారని మండిపడ్డారు. శానిటేషన్, డ్రైనేజీ, డంపింగ్ యార్డు నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. రోడ్లు, పార్కులు కబ్జాదారుల చెర నుంచి కాపాడటంలో ఆయన విఫలమయ్యారని అన్నారు. గతేడాదిగా జరిగిన అవినీతి, అక్రమాలపై పూర్తిస్థాయి విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కమిషనర్‌కు వ్యతిరేకంగా ధర్నా చేసి, సీడీఎంఏ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా అధికారుల నుంచి ఎలాంటి స్పందనా కనిపించడం లేదన్నారు. అర్హత లేని అధికారులను కొనసాగిస్తే వచ్చే డిసెంబరులో కార్పొరేషన్ ప్రజలతో కలిసి తాము ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకుడు ఆకుల సతీష్, అమలేశ్వరి, నల్ల జయశంకర్‌గౌడ్, కంది శ్రీరాములు, పులి బలరామ్, భీమ్‌రాజు, అరుణ్, కృష్ణ , శంకర్‌రెడ్డి, సంతోష్‌గుప్త పాల్గొన్నారు.

ప్రజావాణికి అనూహ్య స్పందన



దరఖాస్తులను స్వీకరిస్తున్న డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సరికిళ్ల కార్యాలయాలలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఇంజినీరింగ్ విభాగానికి రెండు, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాలకు ఆరు, విద్యుత్ విభాగానికి ఒక దరఖాస్తు వచ్చినట్లు డీసీ నర్సింహ తెలిపారు. గాజులరామారం సర్కిల్ పరిధిలో ఉన్న ఇంజనీరింగ్ విభాగానికి మూడు, టౌన్ ప్లానింగ్, విద్యుత్ విభాగాలకు చెరో ఒక దరఖాస్తు వచ్చినట్లు డీసీ మల్లారెడ్డి తెలిపారు. అర్జీలను పరిశీలించి సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గాజులరామారంలో ఉన్న బతుకమ్మబండ, కేఎం పాండు బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని న్యాయవాది ఎస్.కమలాకర్, చెట్ల వెంకటేష్‌లు విన్నవించారు. ఆ మేరకు ఉప కమిషనర్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు.
గాజులరామారం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి)

ఎడ్యుకేషన్ పాలసీపై జేఎన్‌టీయూ కసరత్తు

హైదరాబాద్ సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్-2047 పేరిట ప్రభుత్వం రూపొందిస్తున్న విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో జేఎన్‌టీయూ కీలక భూమికను పోషిస్తోంది. జాతీయ ఎడ్యుకేషన్ పాలసీకి వ్యతిరేకం కాకుండానే.. రాష్ట్ర అవసరాల కోసం ఎడ్యుకేషన్ పాలసీని ప్రభుత్వం రూపొందిస్తుండగా ఇందుకుగాను జేఎన్‌టీయూ ఆచార్యులు నెలరోజులుగా కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 విభాగాలు/ విద్యాసంస్థలు పనిచేస్తుండగా అందులో జేఎన్‌టీయూ కూడా ఉంది. వర్సిటీ తరఫున రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తులసీ రాందాస్‌తో పాటు జేహబ్ డైరెక్టర్ శ్రీదేవి, టీబీఐ డైరెక్టర్ ఆశారాణి, ఐక్యూఏసీ డైరెక్టర్ గిరిధర్, మేనేజ్‌మెంట్ కాలేజీ ప్రిన్సిపాల్ సింధు, సైన్స్ అండ్ టెక్నాలజీ ఆచార్యులు ఉమ, శశికళ నిపుణుల కమిటీలో ఉన్నారు.

ప్రజెంటేషన్

సోమవారం యూనివర్సిటీ వీసీ టి.కిషన్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన డైరెక్టర్ల సమావేశంలో నిపుణుల కమిటీ తాము రూపొందించిన డ్రాఫ్ట్‌ను ప్రజెంటేషన్ ఇచ్చింది. రాష్ట్రంలో ప్రస్తుతం విద్యావ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు, ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి సమగ్ర వివరాలను పొందుపరిచారు. ఈ నెల 29న ప్రభుత్వానికి వైస్‌చాన్సలర్ టీకేకేరెడ్డి అందజేయనున్నట్లు తెలిసింది. సమావేశంలో వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికే టీయూడబ్ల్యూయూజే

జీడిమెట్ల, నవంబరు24 (ఆంధ్రజ్యోతి): టీయూడబ్ల్యూయూజే జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతుందని టీయూడబ్ల్యూయూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం సోమవారం జీడిమెట్లలో ఉన్న ఒక హోటల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కోశాధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్, ప్రధాన కార్యదర్శి వెంకట్రామిరెడ్డిలతో పాటు ఆయన హాజరయ్యారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారితో కొట్లాడి జర్నలిస్టుల సమస్యల కోసం కృషి చేశామన్నారు. గతంలో కనీస సదుపాయాలు ఇవ్వకుండా జర్నలిస్టులను చిన్నచూపు చూసినప్పుడు అక్రిడేషన్ కార్డులు ఇప్పించి గుర్తింపు తెచ్చిన సంఘం టీయూడబ్ల్యూయూజేనని అన్నారు. ప్రస్తుతం హెల్త్‌కార్డులు పనిచేయకపోవడంతో ఎంతో మంది జర్నలిస్టులు, వారి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి వర్గం దృష్టికి అనేక సార్లు తీసుకు వెళ్లామని, వారు సానుకూలంగా ఉన్నారన్నారు. గతంలో మాదిరిగా కాకుండా అర్హులైన వారికే అక్రిడేషన్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, వారికి న్యాయం జరిగేలా జర్నలిస్టు సంఘాలు కృషి చేయాలని కోరారు.

వందేమాతర గీతం ఆలాపన



వందేమాతర గీతం ఆలపిస్తున్న నాయకులు, విద్యార్థినులు

జీడిమెట్ల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరి పోసింది వందేమాతర గీతమని బీజేపీ మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు వాసు అన్నారు. సోమవారం సుభాష్‌నగర్ ఎస్ఆర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో వందేమాతర గీతాన్ని విద్యార్థినీ విద్యార్థులతో కలిసి వారు ఆలపించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శాంపూర్ విజేందర్‌రెడ్డి, సత్యనారాయణ, జి.సత్తిబాబు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు టెన్నిస్ పోటీలు

పేట్ బషీరాబాద్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి.. గ్రీన్ ల్యాండ్స్ టెన్నిస్ అకాడమీలో సీనియర్ సిటిజన్స్‌కు ఒక్క రోజు డబుల్ టెన్నిస్ టోర్నమెంట్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కేపీ రావు మాట్లాడుతూ 100 మందికి పైగా వైద్యులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్ పోటీలలో భాగస్వాములయ్యారని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డా. చైతన్య, డ్రీమ్స్ యూనివర్సిటీ చాన్సలర్ డా.సీ హెడ్ పీవీరెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ యువకుల్లా క్రీడల్లో పాలు పంచుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రొ.ఎంఈ స్వామి, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ బెడ్‌రూమ్ సమస్యలను పరిష్కరిస్తా'

దుండిగల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): డీపోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ సముదాయం లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపల్ డీపోచంపల్లిలోని డబుల్ బెడ్ రూమ్ సముదాయ లబ్ధిదారులు, అసోసియేషన్ సభ్యులు ఆయనను తన కార్యాలయంలో కలిసి సమస్యలను నివేదించారు. ఈ విషయాన్ని ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్, భరత్‌గౌడ్, డబుల్ బెడ్‌రూమ్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి నరేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించండి

● పాలక వర్గాన్ని సైతం నియమించాలి : రెడ్డి సంఘాల ఐక్య వేదిక

పేట్‌బషీరాబాద్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రెడ్డి కార్పొరేషన్‌కు నిధులు కేటాయించి, పాలకవర్గాన్ని నియమించాలని తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతేడాది ప్రభుత్వం.. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదించి, జీవో కూడా విడుదల చేసిందని గుర్తు చేశారు. రెడ్డి కార్పొరేషన్‌కు రూ. 2 వేల కోట్లు నిధులు కేటాయించాలని, ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్‌లు రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 27న ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.



రాష్ట్రపతి నిలయంలో ఫుడ్ కోర్టులో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలను రుచి చూస్తున్న సందర్శకులు



రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన వివిధ పాఠశాలల విద్యార్థులు

రాష్ట్రపతి నిలయంలో...

ఆకట్టుకుంటున్న సాంస్కృతిక కళావైభవం

మూడో రోజు 9000 మంది సందర్శకులు హాజరు

అల్వాల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న భారతీయ కళా మహోత్సవ్ రెండో ఎడిషన్‌లో భాగంగా నిర్వహిస్తున్న పశ్చిమ రాష్ట్రాల విభిన్న సాంస్కృతిక, కళాత్మక వారసత్వ మహోత్సవ వేడుకల్లో మూడో రోజు సోమవారం వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, గోవా, దాద్రా నగర్, హవేలీ, డామన్ డయ్యూలకు చెందిన కళాకారుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆయా రాష్ట్రాలకు చెందిన ప్రసిద్ధిగాంచిన వంటకాలను ఫుడ్ స్టాల్స్‌లో విక్రయించారు. సోమవారం 9 వేల మంది సందర్శకులు రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించి కళామహోత్సవ్ వేడుకలను తిలకించారు.

పార్థివ దేహాల దానంపై అవగాహన

షాపూర్‌నగర్, నవంబర్ 24(ఆంధ్రజ్యోతి): మల్లారెడ్డి మెడికల్ కాలేజీ ఫర్ ఉమెన్‌లో సోమవారం "బాడీ డొనేషన్ ఏ గిఫ్ట్ బియాండ్ లైఫ్ ఫెలిసిటేషన్ ఆఫ్ బియాండ్ లైఫ్, ఫెలిసిటేషన్ ఆఫ్ డోనర్ ఫామిలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్థివ దేహాలను మెడికల్ కాలేజీలకు దానం చేయుడంలో ప్రాధాన్యత గురించి పలువురు ప్రసంగించారు. డోనర్ ఫ్యామిలీలను సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడు డాక్టర్ ఎంజీఆర్ మెడికల్ యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ సుధా శేషయ్యన్ హాజరయ్యారు. ఆయనతో పాటు మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ చాన్సలర్ డాక్టర్ అనిల్‌కౌల్, మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠ్ వైస్ చాన్సలర్ గంజి ఈశ్వరలింగం ప్రెసిడెంట్ ఆఫ్ అమ్మ ఐ ఆర్గాన్ అండ్ బాడీ డొనేషన్ ప్రోమోటర్స్ ఆర్గానైజేషన్ డాక్టర్ శ్రీలత, మల్లారెడ్డి మెడికల్ కాలేజీ ఫర్ విమెన్ అనాటమీ విభాగ అధిపతి డాక్టర్ బాబూరావు, డోనార్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | పున్నారావు: 9985921366